# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### ఎన్నం ప్రకాష్ మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి



**కరీంనగర్, ఆగస్టు 19(నినాదం) :** తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ గత కొన్ని రోజులుగా రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మభ్యపెడు తోంది. రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి పై, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులపై, బిజెపి నాయకులపై ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు.బీసీ బిల్లు, బీసీల రిజర్వేషన్ల విషయంలో రేవంత్ రెడ్డి కి మొదటి నుంచే స్పష్టత లేదు. ఈ అంశాలను బిజెపిపై నెట్టే ప్రయత్నం చేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ప్రయత్నమే తప్ప, బీసీలకు మేలు చేయాలన్న ఉద్దేశం ఆయనకెప్పుడూ లేదు.బీసీల రిజర్వేషన్ బిల్లు ప్రక్రియను ఆయన రాజ్యాంగ బద్ధంగా అమలు చేయలేదు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కూడా పట్టించుకోలేదు.బీసీ కోటాలో ముస్లింలకు రిజర్వేషన్ ఎందుకు ఇస్తున్నారో రేవంత్ రెడ్డి ఇప్పటిదాకా స్పష్టంగా సమాధానం ఇవ్వలేదు. కులగణనలో బీసీల సంఖ్య ఎందుకు తగ్గిందో రేవంత్ రెడ్డి చెప్పాలి.రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాల్లో ఏవీ రాజ్యాంగబద్ధత పాటించడం లేదు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ పలుమార్లు సరైన సూచనలు చేసినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదు.42శాతం రిజర్వేషన్ అమలు చేయాలంటే అందులో 10 శాతం ముస్లింలను కలపకండి. బీసీ కోటాలో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం.గవర్నర్, రాష్ట్రపతి లాంటి రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలపై ఒత్తిడి తేవాలని చెబుతూనే, వారిపై విమర్శలు చేయడం రెండు నాల్కల ధోరణికి నిదర్శనం.

బిజెపి నాయకులు కార్యకర్త స్థాయి నుంచి సాధన చేసి ఎదిగినవారు. కాంగ్రెస్ నాయకుల్లా గాంధీ కుటుంబం మోచేతి నీళ్లుతాగి రాజకీయాల్లోకి రాలేదు. మీలా 2006లో రాజకీయాల్లోకి వచ్చి 2023లో ముఖ్యమంత్రి అవడం వెనుక ఎంతమంది మోచేతి నీళ్లు తాగారో ప్రజలకు అర్థమవుతోంది.బీజేపీలో నాయకులు 30-35 ఏళ్లు కార్యకర్తలుగా పనిచేసి, కేంద్ర మంత్రులుగా ఎదిగారు. అలాంటి నాయకులను “మోచేతి నీళ్లు తాగుతున్నారంటూ అవమానించడం దుర్మార్గం.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న హామీల్లో ఒక్కదాన్నీ అమలు చేయలేదు. అందుకే ప్రజలు కాంగ్రెస్ విశ్వాసం కోల్పోయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైఖరికి తగిన బుద్ధి చెబుతారు. ప్రజలను మభ్యపెట్టే ప్రదర్శనలు.. ఇవి అసలు సమస్యలపై దృష్టి మళ్లించడానికే. ఒకవైపు బిల్లు ఆలస్యమవ తోందంటారు. మరోవైపు ఎన్నికలు దగ్గర పడ్డాయని చెబుతున్నారు. ఈ వైఖరే బీసీలను మభ్యపెట్టి ఎన్నికల ముందే మోసం చేయాలనే కుట్ర.బీసీల మద్దతు బిజెపి కి లేదన్న తప్పుడు ప్రచారం నడిపించేందుకు కాంగ్రెస్ ఇలాంటి డ్రామాలు చేస్తోంది. కానీ ప్రజలకు నిజం తెలుసు.. బీసీలకు న్యాయం చేసింది బిజెపియేనని. బీసీ ర్యాలీ పేరుతో ప్రత్యేక రైళ్లు, వసతులు కల్పించినా, ప్రజల నుంచి స్పందన రాలేదు. కానీ బీసీ సంఘాలు మాత్రం స్వచ్ఛందంగా బిజెపి సమావేశాలకు వచ్చారు. ఇది వారిలో ఉన్న నమ్మకానికి నిదర్శనం.నరేంద్ర మోదీ , కిషన్ రెడ్డి , బండి సంజయ్ కుమార్ బీసీల శత్రువులని రేవంత్ రెడ్డి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారంతో బీసీలకు న్యాయం చేయడంలో తీవ్రంగా విఫలమయ్యారు.అన్నారు.

# గ్రామాలలో పర్యటించిన మండల అధికారులు

### సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు

**భీమదేవరపల్లి ఆగస్టు 19 (నినాదం న్యూస్) :** గ్రామాలలోని ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడకుండా ఉండాలని హుస్నాబాద్ స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సూచన మేరకు భీమదేవరపల్లి మండలంలోని మండల స్థాయి అధికారులు, మంత్రి ఓ ఎస్ డి మండలంలోని గ్రామాలలో పర్యటించారు. మంగళవారం ప్రారంభమైన అధికారుల గ్రామ పర్యటన లో భాగంగా మొదటి రోజు రాంనగర్ గ్రామంలో మొదటిగా ప్రారంభించారు. గ్రామంలోకి వచ్చిన అధికారులకు గ్రామ ప్రజలు గ్రామంలోని వివిధ చోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని అన్నారు. గ్రామంలో రోడ్లు బురదమయంగా ఉన్నాయని నడవడానికి గాని టూవీలర్ వెళ్లడానికి కూడా అనుకూలంగా లేవని అటువంటి చోట మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులు చేయాలని కోరగా అధికారులు సానుకూలంగా స్పందించారు. చిన్న గ్రామంలో బూత్ కు ఎనిమిది చొప్పున ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడంతో ఇల్లు లేని నిరుపేదలు నిరుపేదలు ఉన్నందువలన అర్హులైన నిరుపేదలందరికీ ఇల్లు వచ్చేలా తగిన సంఖ్యలో ఇల్లు కేటాయించాలని అధికారులను కోరారు. మొదటిరోజు జరిగిన ఈ కార్యక్రమం రామ్ నగర్ తో మొదలై బొల్లోనిపల్లి రత్నగిరి వంగర రంగయ్యపల్లి మాణిక్యపూర్ గాంధీనగర్ కొప్పూరు విశ్వనాథ కాలనీ భీమదేవరపల్లి కొత్తపల్లి గ్రామాలలో పర్యటించి అధికారులు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఓ ఎస్ డి, తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ అధికారి పద్మ, ఏఈ లు వినయ్, శశిధర్, ఏపీవో కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, సీనియర్ నాయకులు కొలుగురి రాజు, ఆదరి రవీందర్, యువజన కాంగ్రెస్ నాయకులు నరేందర్, శ్రీకాంత్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు గ్రామ శాఖ రాంనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు సయ్యద్ భాష తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 19(నినాదం):** జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలం అందుగులపేట గ్రామంలోని వాగు, కల్వర్టు ప్రాంతాలను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరద పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నంబర్ ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అందుగులపేట గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్వర్టు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో మురుగు కాలువలు, రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, వాగులలో వరద ఉధృతిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగునీటి కారణంగా దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిలువలను ఎప్పటికప్పుడు తొలగించాలని, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ పిచికారి చేసి దోమల వృద్ధిని నిరోధించాలని, సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. తాగునీటి కారణంగా వ్యాప్తి చెందే వ్యాధులను నియంత్రించేందుకు క్లోరినేషన్ చేయాలని, కాచి చల్లార్చి వడపోసిన నీటిని తాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా వాగులు, నది, చెరువులలో వర్షపు నీరు అధికంగా ఉన్నందున చేపల వేటకు వెళ్లకూడదని, వరద పరిస్థితులలో పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు టామ్ టామ్ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. మీడియా ప్రతినిధులు ప్రజలలో నెలకొన్న ఆందోళన తొలగించే విధంగా వాస్తవ కథనాలను తెలియజేయాలని తెలిపారు. వాగులు, నది వద్దకు ఎవరు వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపడుతున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సేవలు అందించేందుకు 90 మంది సభ్యులతో కూడిన 3 ఎస్. డి. ఆర్. ఎఫ్. బృందాలు, రక్షణ పరికరాలతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌ని తనిఖీ చేసిన సీపీ

### యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు : రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్



**చెన్నూరు ఆగస్టు 19(నినాదం న్యూస్) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపనపల్లి వద్ద యూరియా ఎరువుల అక్రమ రవాణా నియంత్రణ కోసం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను గత కొద్దిరోజులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నతాధికారుల సందర్శనలో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ చెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూ యూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. ఇట్టి చెక్ పోస్ట్ వద్ద గత రెండు రోజుల క్రితం యూరియా ను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని ఓ కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. గౌరవ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీస్, ఇతర శాఖల అధికారులతో టాస్కోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అదేవిదంగా జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు 24ఇ7 సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తనిఖీ లు నిర్వహించడం జరుగుతుంది. ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయంలో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతోపాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు ఈ తనిఖీల్లో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్, ఇతర శాఖ ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలను సందర్శించిన ఎస్పీ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాముత్తారం, (నినాదం):** గత నాలుగు రోజులుగా కురుస్తున్న బారీ వర్షాలు కారణంగా వరదకు గురయ్యే ప్రభావిత ప్రాంతాలను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పరిశీలించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలను, పెగడపల్లి గ్రామ సమీపంలోని పెద్దవాగును, మండలంలోని అలుగువాగును పరిశీలించారు. ఈ సందర్భంగా కాటారం సిఐ నాగార్జున రావుకు, మహాముత్తారం ఎస్సై మహేందర్, సిబ్బందికి తగిన సూచనలను చేశారు. మండలంలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వారికి జిల్లా యంత్రాంగం పోలీసులు, ఎటువంటి సహాయం అయినా వెంటనే అందించడానికి సిద్ధంగా ఉన్నారని, ఏదైనా అపత్కర పరిస్థితి ఏర్పడితే డయల్ 100 లేదా పోలీసులకు తెలియపరచాలని తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజలను రక్షించడానికి రెస్క్యూ టీం అందుబాటులో ఉందని ఆపద సమయంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల కిరణ్



**మంథని ఆగస్టు 19 (నినాదం) :** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి గా మంథని మండలం సూరాయ్యపల్లి గ్రామానికి చెందిన ఆకుల కిరణ్ పటేల్ ను నియమిస్తూ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా విశేష సేవలు అందించి సంఘ సంక్షేమం కోసం కృషి చేసినందుకు గాను రాష్ట్ర నాయకత్వం గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియామకం చేశారు. ఆకుల కిరణ్ నియామకం పట్ల పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్క రామస్వామి, రామగుండం నియోజకవర్గం బాద్యుడు అమెరిశెట్టి రామస్వామి పటేల్, మంథని నియోజకవర్గం బాద్యుడు మచ్చ కుర్తి చంద్ర మౌళి పటేల్, కార్యదర్శి బండారి రామూర్తి పటేల్, మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు కోఆర్డినేటర్ తూముల శ్రీనివాస్ పటేల్, వునుకొండ శ్రీధర్ పటేల్ కరీంనగర్ నగర్ నాయకులు జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు పటేల్, కార్యదర్శి ధమారా కొండా సంతోష్ ముప్పిడి సునీల్ పటేల్ మంచిర్యాల గాదె సత్యనారాయణ పటేల్ చెన్నూర్ అర్నె సమ్మయ్య పటేల్, పున్నం చెంద్ పటేల్, మంథని టౌన్ అధ్యక్షుడు కొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్,ఇస్రో ఛైర్మెన్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న మల్లికార్జున్



**చింతపల్లి, ఆగస్టు 19(నినాదం) :** మండలంలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ చెట్టుపల్లి మల్లిఖార్జున్ ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన 84 వ స్నాతకోత్సవం కార్యక్రమంలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ, ఇస్రో ఛైర్మెన్ డాక్టర్. వి.నారాయణన్ ల చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టాఅందుకోవడం పట్ల ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.పొలిటికల్ సైన్స్ విభాగంలో అంతర్జాతీయ సంబంధాల అధ్యయనంలో భాగంగా “ఈశాన్య భారతంలో సాయుధ దళాల తిరుగుబాట్లు- దేశ అంతర్గత భద్రత” అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్ర విభాగం ప్రొఫెసర్.జి.రాంరెడ్డి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను పీహెచ్‌డీ పట్టాను ఆయన కు అందజేశారు.డా.బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో పీహెచ్‌డీ పూర్తి చేసి, ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకోవడం పట్ల చాలా సంతోషంగా ఉందని, వ్యవసాయ కూలీలుగా పనులు చేసి, ఎన్నో అవమానాలు, అణిచివేతలను ఎదుర్కొని తనను చదివించిన తల్లిదండ్రులకు ప్రాథమిక,ఉన్నత విద్యకు దోహదపడిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పీహెచ్‌డీ పూర్తి చేయుటకు తోడ్పాటునందించిన యూనివర్శిటీ ఆచార్యులు, సహకరించిన మిత్రులు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలోని ప్రతిష్టాత్మక కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో గాని విదేశీ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ డాక్టోరల్ పూర్తి చేసి భవిష్యత్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా స్థిరపడాలన్నదే తన లక్ష్యమని ఆయన తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులాంటివి

## జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కార్యాలయం నుంచి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గచ్చిబౌలిలోని జీపీఆర్ఏ క్వార్టర్స్ రోడ్డులో గల తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ బిల్డింగ్ ప్రాంగణంలో నేడు ఉదయం 9.00 గంటలకు ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి నూతనంగా నిర్మించబోయే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవన సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వి.జగదీశ్వర్ గౌడ్ మంగళవారం ఓ ప్రతిక ప్రకటనలో పేర్కొన్నారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, వార్డ్, ఏరియా కమిటీ ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, శ్రేయభిలాషులు, అభిమానులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశ వర్కర్ల నిరసన

### పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



**భీమదేవరపల్లి ఆగస్టు 19 (నినాదం న్యూస్) :** ఆశా కార్యకర్తలకు ప్రభుత్వం 18,000 వేతనం ప్రకటించి ఉద్యోగ భద్రత కల్పించాలని భీమదేవరపల్లి మండలంలోని వంగర, ముల్కనూర్ ప్రభుత్వ ఆసుపత్రుల ముందు ఆశ కార్యకర్తలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ నాయకురాలు పద్మ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26 వేలుగా చెల్లించాలని అన్నారు. ఆశ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ మరణించిన ఆశా కార్యకర్తలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అన్నారు. టార్గెట్లు పెట్టి తమతో చేపిస్తున్నారని, పనికి తగ్గ వేతనం చెల్లించడం లేదని అన్నారు. మండలంలోని ముల్కనూర్ పిహెచ్సి పరిధిలోని ఆశ వర్కర్ అనారోగ్యంతో మరణిస్తే వైద్య అధికారులు, ఆశ కార్యకర్తలు చందాలు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం నుంచి ఇప్పటికీ ఏ రకమైన ఆర్థిక సహాయం అందలేదని అన్నారు. ఆశ వర్కర్ల న్యాయబద్ధమైన డిమాండ్ నెరవేర్చకుంటే రానున్న రోజుల్లో తమ కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని అన్నారు.

# దేశంలో దొంగలు పడ్డారు

### ఓట్లు, సంపద దోచుకుంటున్న పాలకులు

### మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



**మిర్యాలగూడ ఆగస్టు 19( నినాదం) :** దేశంలో ఉన్న సంపద కొల్లగొట్టేందుకు కార్పొరేట్లు, ఓట్లను పాలకులు దోచుకుంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దేశ సంపదను కొంతమంది దోచుకుంటున్నారని తమ శాతం పేద ప్రజలకు దక్కాల్సిన సంపద కార్పొరేట్ల చేతిలోకి వెళ్ళిపోతుందని విమర్శించారు. వీరికి ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయని దీనివల్ల విద్యా వైద్యం రాజకీయం కార్పొరేటీకరుణ అయిపోయిందని ధ్వజమెత్తారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో అధికారం కోసం తప్పుడు మార్గాలలో అధికారాలను చేజిక్కించుకుంటుందని అందులో భాగంగా బీహార్లో తమకు ఓటు వేయని 65 లక్షల ఓటర్ను తొలగించారని తెలిపారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ సమస్యలు ప్రభుత్వానికి కీలుబొమ్మగా మారిపోయాయని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉందని ఎడమ కాల్వ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలనీ కోరారు. నేటిపారుదల జిల్లాకు చెందిన ఉత్తంకుమార్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పటికీ చివరి భూములకు నీరందడం లేదని చెప్పారు. చివరి భూములకు నీరు అందే విధంగా ఎడమకాలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా నాయకులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, శశిధర్ రెడ్డి, రేమిడల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, నాయకులు కరీం, నాగేశ్వర రావు నాయక్, రామారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అపురూపమైన క్షణాలను నిక్షిప్తం చేసేది ఒక ఫోటోగ్రఫీనే



**కోదాడ,ఆగస్టు 19(నినాదం):** జీవితంలో అపురూపమైన క్షణాలను నిక్షిప్తం చేసి భవిష్యత్తులో గుర్తుంచుకునే విధంగా ఉపకరించేది ఒక ఫోటోగ్రఫీ మాత్రమే అని ఫోటోగ్రాఫర్ల సంఘ మండల అధ్యక్షులు పిల్లుట్ల వెంకట్ పేర్కొన్నారు మంగళవారం ఫోటోగ్రాఫర్లతో కలిసి అంతర్జా తీయ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా కోదాడలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఈ వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితి కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోటో గ్రాఫర్లు ఐక్యమత్యంతో తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఫోటో గ్రాఫర్లకు సబ్సిడీపై కెమెరాలు అందజేయాలన్నారు ప్రధాన కార్యదర్శి మరి కంటి లక్ష్మణ్ సాయి వంశీ శ్యామల సైదులు సరిగంటి మురళి కృష్ణా విష్ణు సైదాచారి పసి శేఖర్ రెడ్డి నాగరాజు నరసింహారావు సురేష్ శ్రవణం సైదా రాంబాబు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు

# గ్రానైట్ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు

**ఉపాధి కల్పించే మధ్య, చిన్నతరహా పరిశ్రమలను ఆదుకోవాలి**

**పెంచిన రాయల్టీ, పర్మిట్, సీవరేస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి**

**సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు**



**ఖమ్మం, ఆగస్టు 19(నినాదం):** గ్రానైట్ పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పార్టీ జిల్లా కార్యదర్శి సున్నా నాగేశ్వరరావు, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, టీజీఎస్ఎఫ్ నైట్ అసోసియేషన్) ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యుగంధర్, కమర్తపు గోపాలరావు. మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పల వెంకటరమణ, సారా నాగేశ్వరరావు, సీపీలు జిల్లా నాయకులు ఊcగు నర్సింహారావు, సీపీ(ఎంఎల్) మాస్లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పిలుపునిచ్చారు. గ్రానైట్ పై పెంచిన రాయల్టీ, పర్మిట్, సీనరేస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలనీ, 12 ఏళు బిబిగా రావాల్సిన సుమారు రూ.20 కోట్ల సబ్సిడ్ని వెంటనే విడుదల చేయాలని, వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన 40% సబ్సిడీని పునరుద్ధరించాలని, గ్రానైట్ ఉత్పత్తులపై 18% ఉన్న జీఎస్టీని 5% తగ్గించాలని కి హెక్టార్లలోపు క్వారీలకు షరతులు లేకుండా ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ ఇవ్వాలని సమావేశం డిమాండ్ చేసింది. గ్రానైట్ అసోసియేషన్ వల జిల్లా మాటీ అధ్యక్షులు తమ్మినేని కోటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక హరిత గార్డెన్లో మంగళవారం ఈ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది

**జీవనోపాధి సమస్యగా చూడాలి : ఎం. సాయిబాబు**

గ్రానైట్ సంక్షోభాన్ని లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి సమస్యగా చూడాలనిసీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబ అన్నారు. గ్రానైట్ సంక్షోభానికి ముఖ్య కారణం ఏంటి? అంతర్జాతీయ మార్కెట్లో వాటా భారతదేశ పారిశ్రామిక ఉత్పత్తులదన్నారు. దీనిలోనూ ప్రధానంగా గ్రానైట్ తెలంగాణ, ఆంధ్ర, ఛత్తీస్ గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోనే లభిస్తుందన్నారు. కార్మికులు కోసం ఉద్దేశించిన రూ.1.9 లక్షల కోట్ల ప్రొడక్షన్ లిక్విడ్ ఇన్సెంటిన్ను ఉత్పత్తి పెంపుదు ఉపయోగిస్తున్నారని తెలిపారు. మధ్య చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించికపోతే దేశం ప్రమాదంలో పడుతుందన్నారు. గ్రానైట్ సంక్షోభాన్ని దీర్ఘకాలిక దృష్టితో చూడాలన్నారు.

**గ్రానైట్ పరిరక్షణకు దశలవారీ ఉద్యమాలు: సున్నా నాగేశ్వరరావు**

గ్రానైట్ రంగ పరిరక్షణకు దశలవారీ ఉద్యమాలు చేపట్టాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మన్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తెలంగాణలోని ఖమ్మం, వరంగళ్, కరీంనగర్ జిల్లాల్లో విస్తరించివున్న గ్రానైట్ పరిశ్రమపై ఆధారపడి లక్షలాది మంది కార్మికులు జీవిస్తున్నారన్నారు. జిల్లాలో ప్రత్యక్షంగా 35వేల మంది పరోక్షంగా లక్ష మంది జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. ఈ పరిశ్రమ రకరణాల కారణాలతో తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. జిల్లాలో సుమారు 450 ఫ్యాక్టరీలుంటే ఇప్పటికే వందకు పైగా మూళవడ్డాయన్నారు. అనేక క్వారీలు కూడా నష్టాల్లో కూరుకు పోయామని తెలిపారు. జిల్లాలో ప్రధానంగా ముగ్గురు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే గ్రానైట్ పరిశ్రమలు విస్తరించి ఉన్నాయని తెలిపారు. సంక్షోభంలో పడిన గ్రానైట్ పరిశ్రమలను ఆదుకోవాల్సిన అవసరం మంత్రులపై ఉందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీ కరశాతం పెంచిందని వినిట్-షీ పేరుతో 40% పన్నులు పెందారని తెలిపారు. రాయల్టీ పెంచటం వల్ల ఒక్కో క్యూబిక్ మీటర్పై రూ. 1,200 అదనపు భారం పడుతుందన్నారు. గత మూడేళ్లలో 115 శాతం పన్నులు గ్రానైటీ ఎ పెంచారన్నారు. ఫ్యాక్టరీని నిలిపివేసినా ఎలక్ట్రిసిటీ చార్జీలు విధించటం సరికాదన్నారు. గ్రానైట్ రంగం మూత పడితే దానిపై ఆధారపడి జీవించే వారే కాకుండా జిల్లా అభివృద్ధిపైనా ప్రభావం పడుతుందన్నారు. 30% నుందికి పైగా మధ్యతరగతి విద్యావంతులు పరిశ్రమలను పెట్టి ఉపాధి పొందుతూ ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. ఇటువంటి గ్రానైట్ పరిశ్రమను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈనెలాఖరు నాటికి జిల్లాలోని ముగ్గురు మంత్రులను కలిచి సమస్యను వివరించాలని, అయినా పరిష్కారం కాని పక్షంలో ఆయా పార్టీల రాష్ట్రనాయకత్వంతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలవాలని ప్రతిపాదించారు. బయినా గ్రాకైట్ రంగ పరిశ్రమలు పరిష్కారం కాని పక్షంలో ఖక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

**గ్రానైటు ఆదాయం కాకుండా ఉపాధిగా చూడాలి : యుగంధర్**

వైట్ రంగాన్ని ప్రభుత్వాలు ఆదాయమార్గంగా కాకుండా ఉపాధిగా చూడాలని టీకేజీఎస్ఎఫ్ వోన్ జిల్లా అధ్యక్షులు యుగంధర్ సూచించారు. రాజకీయాలకు అతీతంగా 451 ఫ్యాక్టరీల పరిరక్షణకు కృషి చేస్తున్న పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రానైట్ పై సెంట్రల్ ఎక్సైట్ను రద్దు చేయాలని కోరాడు. క్వారీల కోసం పట్టాల్యాండ్ పర్మిషన్ తీసుకోవాలంటే రూ.30 లక్షల వరకు ఖర్చు వస్తుందన్నారు. రూ. గోవోలున్న అప్లికేషన్ ఫీజును రూ. లక్షకు పెంచారని తెలిపారు. పోరాటాలతోనే 28% ఉన్న జీఎస్టీని. 15శాతానికి తగ్గించుకున్నామని, దీనిని కళాజానికి తగ్గించుకోవాలన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి కొలతలు కాకుండా స్లాబ్ విధానం తీసు కొచ్చారని తెలిపారు. క్యూబిక్ మీటర్, వార్థిని 4,900 నుంచి రూ.6,900కు 20 శాతం పెంపుతో గ్రానైట్ పరిశ్రమ మరింత ఆగాధంలోకి నెట్టివేయబడుతుందన్నారు. ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా జసిఎస్ ఆఫీసర్లే ఈ వ్యవహారాన్ని నడుపుతున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపాడు గ్రానైట్ పరిశ్రమలపై మోయగలిగే భాగాన్ని మాత్రమే వేయాలని కోరారు.

**గ్రానైట్ మనుగడ లేకపోతే జిల్లానే ప్రమాదం**

గ్రానైట్ మనుగడ లేకపోతే జిల్లాకే ప్రమాదమని సీపీఐ జిల్లా నాయకులు శింగు నర్సింహారావు. బీఆర్ఎస్ . జిల్లా నాయకులు ఉప్పల వెంకటరమణ, సీపీఐ(ఎంఎల్) మాస్ న్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు న్యూనెమో జిల్లా నాయకులు మోహన్ పు ఆందోళన వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా గ్రానైట్ రంగం తన ప్రాబవాన్ని కోల్పోతోందన్నారు. మోడీ ప్రభుత్వం ఐదా పారిశ్రామిక వేత్తలకు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసినప్పుడు జిల్లాలోని గ్రానైట్ పరిశ్రమలకు రావాల్సిన రూ.20 కోట్ల సబ్సిడీని ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు రాజారావు, తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదన్ని మాదినేని రమేష్ నాయకులు బండి రమేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విష్ణు కళ్యాణం వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్, బోడపట్ల సుదర్శన్, జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ టీయూసీ రాష్ట్ర నాయకులు రామయ్య ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయు, గ్రానైట్ అసోసియేషన్ నాయకులు కమరపు గోపాలరావు, మోరంపుడ్ పరమేశ్వరరెడ్డి, బుగ్గవీటి శ్రీధర్, తెడ్డు రమేష్, వేముల రవి, కొనకంచి మల్లి, తమ్మినేని సాగర్, రియాజ్, బాదా రామ్మూర్తి, లాల్ ప్రతాప్, పెరుమాళ్లపల్లి రవికుమార్, రాంగోపాల్రెడ్డి, మాలినేది అనిచ్కుమార్, శ్వేరన్ తదితరులు పాల్గొన్నారు.

## పారితోషికం వద్దు కనీస వేతనం ఇవ్వాలి

**ఆశా వర్కర్ల డిమాండ్**

**పీహెచ్సీ ముందు సిఐటీయు ధర్నా డాక్టర్‌కు వినతి**





**గుండాల, ఆగస్టు 19(నినాదం):** మండల కేంద్రంలో మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటీయు ఆధ్వర్యంలో తమకు పారితోషకం వద్దని ఫిక్స్ వేతనం ఇవ్వాలని కోరుతూ పిహెచ్సి ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక డాక్టర్ సుధీర్ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. తమకు ప్రతి నెల వేతనం సక్రమంగా చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ 20 తారీకు గడుస్తున్నప్పటికీ వేతనం ఇవ్వలేదని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం మాట దాటి వేసిందని అందుకనే ఈనెల 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, 30 న హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించనున్నట్లు సిఐటీయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యురాలు వజ్జ సుశీల తెలిపారు. జబ్బ ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తమతో వెట్టి చాకిరి చేయిస్తున్నదని కనీస వేతనం అమలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమం పూనేమ్ సరోజ, ఊకె విజయలక్ష్మి, లక్ష్మీనరసమ్మ, కల్తీ వసంత ,వినోద, ఈశ్వరి, ఈసం రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డికొమురయ్య కాలనీని సందర్శించిన సీపీఎం నాయకులు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 19 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని 11వ డివిజన్ లోని దొడ్డికొమురయ్య కాలనీని సీపీఎం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, నగర కార్యదర్శి సుజాతలు మాట్లాడుతూ నిలువ నీడ లేని నిరుపేదల కోసం సీపీఎం పార్టీ ప్రజా ఉద్యమాలను చేసి 500 కుటుంబాలు నివాసం ఉండే విధంగా దొడ్డుకొమురయ్య కాలనీని ఏర్పాటు చేసిందని అన్నారు. 60 గజాల భూమిలో నివసిస్తున్న పేదలను కొందరు ఆక్రమణదారులు వారిని ఖాళీ చేయించేందుకు బెదిరింపులకు గురి చేయడం సరికాదన్నారు. గతంలో దొడ్డికొమురయ్య కాలనీని నుంచి ఇద్దరు కార్పొరేటర్లు మేయర్లుగా పని చేసినా ప్రజల బ్రతుకులు బాగుపడలేవన్నారు. పేద ప్రజలకు పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, ఇప్పటికి మౌళిక సదుపాయాలు కల్పించలేదని అన్నారు. పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణం చేపట్టి వారికి అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు కల్పించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు రాములు, నగర కమిటీ సభ్యులు అనిత, శాఖ కమిటీ సభ్యులు యశోద, రజియా, సంగీత, లక్ష్మీబాయి, రమాబాయి, గోదావరి, జై శ్రీ, మంగళ బాయి, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు



**వైరా, ఆగస్టు 19 (నినాదం):** డిజె శబ్దాల నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని వైరా సీఐ నునావత్ సాగర్ ఎస్సై పుష్పాల రామారావు అన్నారు. రానున్న గణేశ్ ఉత్సావాలను దృషిలో పెట్టుకొని మంగళవారం వైరా మండల ప్రాంతాలలో డిజె శబ్దాలు నిర్వహించే యాజమానులతో వైరా పోలీస్ స్టేషన్ లో అవగాహన కల్పించారు. అనంతరం వైరా ఎస్సై పుష్పాల రామారావు వారికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుభాకార్యలతో పాటు మతపరమైన ఊరేగింపుల్లో మైకులు మినహా శబ్ద కాలుష్య వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని సూచించారు.డీజేల వల్ల పెరిగే శబ్ద కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, అదేవిదంగా కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల సమస్య తల్లెతే అవకాశం ఉంటుందని కాబట్టి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని అన్నారు.

## అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దు

**ఎస్సై సాయి కిషోర్ రెడ్డి**



**దమ్మపేట, ఆగస్టు 19(నినాదం):** అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటికి రావోద్దని స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు మరో రెండు రోజులు పాటు అత్యధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అత్యవసరం అయితే తప్ప బయటకు రావోద్దని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ క్రమంలో మత్స్యకారులు, స్థానికులు కానీ చెరువుల, కాలువలు వద్దకు చేపల వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. వరద నీరు అధికంగా ప్రవహిస్తే ఆయా గ్రామాల ప్రజలు వెంటనే సమాచారం అందించాలని కోరారు.

## వైరాలోని కొత్తగూడెం మెయిన్ రోడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి

**గంధం టవర్స్ వద్ద మురుగునీరును తొలగించాలి**

**ప్రజల ఆరోగ్యం, ప్రాణాలను కాపాడాలి**



**వైరా ఆగస్టు 19 (నినాదం):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని వైరా కొత్తగూడెం రోడ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, గంధం టవర్స్ వద్ద మురికి నీటిని వెంటనే తొలగించాలని సిపిఐ(ఎం) బ్రాహ్మణపల్లి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ కొత్తగూడెం రోడ్ లో గంధం టవర్స్ వద్ద డ్రైనేజీ నీరు మెయిన్ రోడ్డు పై పంట కాలువలా ప్రవహిస్తుందని అన్నారు. గంధం టవర్స్ అపార్ట్మెంట్ లో దాదాపు 60 కుటుంబాలు ఉంటున్నాయని, వాళ్లందరూ వాడకం చేసిన మురికి నీరు డ్రైనేజీ లేక రోడ్డు మీదకు వస్తున్నాయని అన్నారు. మురికి నీరు జాతీయ రహదారిపై కాలువలా ప్రవహిస్తుందని, విపరీతమైన దుర్వాసన వస్తుందని, ఎదురుగానే అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నా కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శిస్తున్నారు. వాహనాలు వెళ్ళేటప్పుడు రోడ్డు మీద వెళుతున్న ప్రయాణికులు, బాటసారిలపై మురుగు నీరు పడుతుందని తెలిపారు. మురుగు నీటి నుంచి వచ్చే దుర్వాసనతో అంటురోగాలు వచ్చే ప్రమాదం ఉందని, ఎడతెరిపిలెకుండా పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి విష జ్వరాలు ఇప్పటికే ప్రారంభం అయినాయని,విష జ్వరాల భారీ నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని, పారిశుధ్యం మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించాలని, వైరా మున్సిపాలిటీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తక్షణమే ప్రత్యేకమైన నిధులు కేటాయించి వైరా రింగ్ రోడ్డు నుండి వైరా ప్రాజెక్టు అలుగు వాగు వరకు డ్రైనేజీ నిర్మాణం చేసి మురుగు నీరు పంపించే విధంగా మాస్టర్ ప్లాన్ రూపొందించి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, బ్రాహ్మణపల్లి శాఖా కార్యదర్శి, వైరా పట్టణ కమిటీ సభ్యులు పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్,వేల్పుల మైఖేల్,గుత్తా వాసుదేవరావు,కొంగర నాగేశ్వరావు, చింతోజు నాగేశ్వరావు,వెల్పుల రాములు,చావా కళావతి, కొంగర విమల,కాంద్ర రవి తదితరులు పాల్గొన్నారు.

## సాయికిరణ్‌పై దాడిచేసిన మార్వాడీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్**



**కొడంగల్, ఆగస్టు 19 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని మొండమార్కెట్లో దళిత యువకుడు సాయికిరణ్ పై దౌర్జన్యం గా దాడిచేసిన మార్వాడి లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ అన్నారు. బతుకు దెరువు కోసం వలస జీవులు గా వచ్చిన గుజరాతి, రాజస్థాన్ కి చెందిన మార్వాడీలు వ్యాపారం చేసుకుంటూ, అనేక చేతివృత్తుల వ్యాపారాలను దెబ్బతీస్తున్నాయనీ అసహనం వ్యక్తంచేశారు.వ్యాపారం కోసం వచ్చిన వాళ్ళు వ్యాపారం చేసుకుని బతుకు కొనసాగించాలే కానీ ఇలాంటి దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.

## మానవత్వమే మా ధర్మం

**అనాథ శవాలకు అంత్యక్రియలు నిర్వహించిన ఎండిఆర్ ఫౌండేషన్**



**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 19 (నినాదం):** సమాజ సేవనే ప్రధాన కర్తవ్యంగా భావిస్తూ, యువతలో మానవతా విలువలు పెంపొందించాలనే లక్ష్యంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ ప్రతిరోజూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఆ క్రమంలో, పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఒక వృద్ధురాలికి కుటుంబ సభ్యుల్లా భావించి అంత్యక్రియలు నిర్వహించగా, మరోవైపు కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న 45 సంవత్సరాల అస్సాం కు చెందిన వ్యక్తి కుటుంబం, పిల్లలు ఉన్నప్పటికీ మద్యానికి బానిసై చివరికి జీవితాన్ని నిర్లక్ష్యం చేసుకుని ఒంటరితనంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి సంబంధించిన వారు ఎవరూ ముందుకు రాకపోవడంతో, ఎం డి ఆర్ ఫౌండేషన్ అతనిని కూడా తన కుటుంబ సభ్యుడిగా భావించి అంత్యక్రియలు నిర్వర్తించింది.

## ఉత్సాహంగా తీజ్ పండుగ



**మహేశ్వరం ఆగస్టు 19 (నినాదం న్యూస్)** నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం లక్ష్మాపురం బీ.కే తండ పరిధిలోని జగదాంబ అమ్మవారి ఆలయంలో మంగళవారం అంగరంగ వైభవంగా తీజ్ పండుగ వేడుకలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో హరివిల్లుల్లాంటి అలంకరణలతో పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – “తీజ్ పండుగ స్త్రీల ఆచార, సంప్రదాయాల ప్రతీక. సమాజంలో ఐకమత్యం, ఆనందం పెంపొందించే ఈ వేడుకలు తరతరాలుగా కొనసాగాలని కోరుకుంటున్నాను” అన్నారు. ఈ వేడుకల్లో జరపల నిర్మల, కొర్ర నిర్మల, గంటల చందు నాయక్, మూడవత్ (గంటల) నాను ఆధ్వర్యంలో గ్రామ మహిళలు, యువతులు సాంప్రదాయ గీతాలు పాడుతూ తీజ్ సంబురాలను మరింత భక్తిశ్రద్ధలతో జరిపారు. గ్రామస్తులంతా ఒకేచోట చేరి తీజ్ పండుగను జరుపుకోవడంతో లక్ష్మాపురం బీ.కే తండలో పండుగ వాతావరణం నెలకొంది. జగదాంబ అమ్మవారి ఆలయ ప్రాంగణం పూలతో, దీపాలతో కళకళలాడగా – మహిళల నృత్యాలు, జానపద గీతాలు పండుగ సంబురాలకు మరింత అందాన్ని తెచ్చాయి.

## నేడు శంకర్‌పల్లికి రానున్న తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు



**చేవెళ్ల ఆగస్టు 19(నినాదం):** నేడు రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లికి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీతారావు రానున్నారని జిల్లా అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భరత్ తెలిపారు. ఆరోగ్య సంకల్ప కార్యక్రమం జడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో జరగనున్నదని, విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్లను అందజేయనున్నారని పేర్కొన్నారు.మండల, మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని జ్యోతిభీమ్ భరత్ కోరారు.

## పాదచారుల పట్ల శ్రద్ధ వహించడం ప్రతిఒక్కరి బాధ్యత

**• న్యాయవాది రామకృష్ణ**



**చేవెళ్ల ఆగస్టు 19(నినాదం):** పాదాచారుల పట్ల శుద్ధ వహించాలని న్యాయవాది రామకృష్ణ అన్నారు. గత కొద్దిరోజులుగా ఎడతెరిపిగా కురుస్తున్న వర్షాల వల్ల రైతులు ప్రజలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు న్యాయవాది రామకృష్ణ నినాదం పాత్రికేయులతో మాట్లాడారు. చేవెళ్ల పట్టణ కేంద్రానికి,వివిధ గ్రామాల నుంచి ప్రజలు, అవసరాల నిమిత్తం వస్తుంటారని,కళాశాలలకు, స్కూళ్లకు విద్యార్థులు వస్తుంటారని అన్నారు,ఈ నేపథ్యంలో ప్రజలు విద్యార్థులు పాదచారులు రోడ్డుపై నడిచేటప్పుడు, రోడ్డు దాటేటప్పుడు, వాహనదారులు పాదచారుల పట్ల, శ్రద్ధ వహించి, వాహనాల వేగాన్ని తగ్గించాలని అవసరమైతే ఆగాలని అన్నారు. పాదచారులకు సురక్షితంగా రోడ్డు దాటే అవకాశం కల్పించాలని సూచించారు పాదచారులు ఉన్న ప్రాంతాల్లో, పాఠశాలలు, పార్కులు, నివాస ప్రాంతాలలో వాహనదారులు హారన్ మోగించడం, రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని అన్నారు. పాదాచారుల,పట్ల శ్రద్ధ వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.